రాయుడు

నరసింహ శాస్త్రి

28/6/54

శనివారం

RANGAM BROS

G. T., MADRAS.

నటీ నటులు.

Attended at Argoes talkies

# "TARA-SASANK"

## తారా - శశాంక్

---

| | | |
|---|---|---|
| శ్రీ | పి. సూరిబాబు | ... బృహస్పతి |
| ,, | టి. రామకృష్ణశాస్త్రి | ... చంద్రుడు |
| ,, | పారేపల్లి సుబ్బారావు | ... ఇంద్రుడు |
| ,, | కె. కృష్ణదాసు | ... అత్రి |
| ,, | కె. శివరావు | ... జంబూక శర్మ |
| ,, | హరనాథ్ | ... బాలచంద్రుడు |
| ,, | లంకాసత్యం | ... లంబోదర శాస్త్రి |
| ,, | హిమామ్ | ... చిన్న గురువు |
| ,, | ఎస్. దక్షిణామూర్తి | ... అగ్ని |
| ,, | వి. కొండల్ రావు | ... రథసారథి |
| ,, | పి. సూర్యం | ... శిష్యుడు |
| శ్రీమతి | కె. పుష్పవల్లి | ... తార |
| ,, | టి. సుందరమ్మ | ... శాంత |
| ,, | సత్యాబాయి | ... అనసూయ |

# "TARA-SASANK"

## SYNOPSIS

BRIHASPATHI is a proverbial name in Hindu mythology for wisdom. Though a wise man he committed a grave blunder in his old age. He married Tara a girl of sweet sixteen, and her name too became as famous as Brihaspathi's, in an entirely different mannor.

Tara was brought up in an orthodox household and learnt to regard her husband as her God on earth. Her only thought and sole activity from dawn to sunset was to merit the pleasure of her husband by her care and devotion, worship and vigilance, in attending to his needs. Tara had not only to look after her husband, but also to see to the well-being of his disciples. Guests, if any, had also to be ministered to, as hospitality forms the out-standing trait of Hindu household civilisation.

Among the disciples, were Jambuka Sarma and Lambodara Sastri, well known for their madcap pranks. Along with them was a girl disciple



known as Santha. She was of a different mould and her heart used to melt for Tara's plight. She thought that Tara was lost for ever and wished to reclaim her to the elysian fields of romance. She used to connive and manipulate in such a manner that her clandestine meetings with Lambodara Sastri and Jambuka Sarma were witnessed by Tara somehow. Her purpose was mainly to awaken the slumbering sex instinct in Tara and make her realise that worship and service of her husband alone do not go to constitute woman's happiness.

Chandra, the only son of Athri and Anusuya, joined Brihaspathi as a disciple. From the moment Chandra arrived, Tara began to feel quite different. She felt some unknown joy pervading her whole being and the mere presence of Chandra cast a spell of bliss and sweetness over her which she had never experienced in her life before.

Days passed as if in dream-land and Tara unconsciously and unwittingly was walking into the trap of love. She also began to feel its giddy effects and decided to banish all such unholy and unwholesome thoughts.

Santha was too smart for Tara and anticipating such an eventuality, began to woo Chandra herself.

This was too much for Tara and all her pious resolutions deserted her. Her only thought was to rescue Chandra from the amorous advances of Santha and never thought the price she would have to pay by way of loss of repute, shelter and her fair name. Love reasons little and hazards one's all to gain its object, and love-stricken Tara was no exception.

Poor bewildered Chandra speechless, crest-fallen and spell-bound meekly followed Tara and trembled literally anticipating the outburst of impending storm of abuse and admonition. How he fared at the hands of Tara and what transpired after is better witnessed by you on the screen, as words cannot but fail to picturesquely portray such poignant situations.

*Hear the Song hits on*

**"Hutchins" & "Sun" Records.**

# తారా-శశాంక్

## కథా సంగ్రహము.

బుద్ధికి బృహస్పతి అనడం మీరు వినేఉంటారు. అతను 'తార' అనే ఏళ్లకు చిన్నదాన్ని, చూపులకు చక్కనిదాన్ని చేసుకున్నాడు. ముసలితనంలో ముచ్చట్లు! తారకువచ్చీ రాని యవ్వనం. భర్త ఏమిటో ఎరగని లేత వయస్సు. కాపురానికి వచ్చింది మొదలు బృహస్పతిని భక్తితో పూజించేది. శిష్యులను కన్నబిడ్డలలాగ చూచుకునేది. అతిథులను సత్కరించేది. అభ్యాగతులు వస్తే ఒకరోజునైనా విసుక్కున్న పాపాన్ని పోలేదు. బృహస్పతి తార సుగుణాలు చూచిన కొలది ఎంత పొరపాటు చేశాను, అని మనస్సులో నొచ్చుకునేవాడు. కాని మగవాడు పైకిపొక్కుతాడా ? మేకపోతు గాంభీర్యంగా రోజులు తర్లిస్తున్నాడు.

బ్రహ్మచారీ శత మర్కటః అంటే ఒక బ్రహ్మచారి ఉన్నాడే నూరు కోతులు చేసే అంత అల్లరి చేస్తాడని భావం. అటువంటిది బృహస్పతి యిద్దరు బహ్మచారులకు పాఠం చెప్పేవాడు. లంబోదర శాస్త్రి, జంబూక శర్మల జతచేరింది శాంత అనే పడుచుపిల్ల. శాంతకూడా బృహస్పతి దగ్గఱ పాఠాలు చెప్పించుకునేది పెళ్లికాలేదు. శాంతకు పెళ్లి ఎందుకు ? బృహస్పతి పాఠాలకన్న, అతనిశిష్యులే శాంతకు ఎక్కువనచ్చారు. జీవితం అంటే ఏమిటో శాంతకు తెలియజేశారు.

శాంతకు 'తార' అంటే అభిమానం. తార ప్రాణానికి బృహస్పతి ఎక్కడ పోగయ్యాడా అని నొచ్చుకునేది. శాంత చలాకీ మనిషి. పూజా

పునస్కారాలతో తారలో స్త్రీత్వం అడుగంటి పోతున్నాదని గ్రహించింది. దీనికి ఏమిటా మందని పన్నాగం పన్నింది. బృహస్పతి పనిమీద ఎక్కడికైనా వెళ్లడంచూచి, తారను ఎప్పుడూపనేనా, వెధవపని, ఆడుకుందామురా అంటూ యీడ్చుకువెళ్లేది. శిష్యులుకూడా పదండి అంటూ ప్రోత్సాహం చేసేవాళ్లు. శాంత, శిష్యులు బహువినోదంగా కాలము గడపడము తార చూచి, అప్పుడప్పుడు తన బ్రతుకు వృధా అయిపోయిందే అని క్షణికమాత్రం నిట్టూర్పువిడిచేది. యింతలో 'పెనిమిటి దేవుడు', 'ఎంత పాపపు చింత' అంటూ ఏదోపని జ్ఞాపకంవచ్చిన దానిలా శాంతతో వస్తున్నానే అంటూ, ఒకే పరుగున ఆశ్రమంలో పడేది.

బృహస్పతి దగ్గరకు యీ సమయంలో అత్రిమహర్షికిని అనసూయకును పుట్టినకుమారుడు చంద్రుడు చదువుకోడానికి దయచేశాడు. చంద్రుడు యింట్లో కాలుపెట్టాడు. తార హృదయంలో అనుకోని మార్పు వచ్చింది. బృహస్పతి అంటే ఎంత భక్తిగాఉందో, చంద్రుడంటే అంత ప్రేమతో తార చూడడం మొదలుపెట్టింది. చంద్రుడు కింకా నూనూగు మీసాలు కూడా రాలేదు. కుర్రాడు. అయితేనేం! తార హృదయంలోచీకట్లు విచ్చిపోయినట్టయింది. తన ప్రేమ బూడిదెలో పోసిన పన్నీరు కాలేదనుకుంది. చంద్రుడు కనబడకుండాఉంటే ఒక్కనిముసంకూడ ఉండలేకపోయ్యేది. అలా అని చంద్రుడిమీద తన మక్కువ, బుద్ధిలో బృహస్పతైనా, పెనిమిటిని కనిపెట్టనిచ్చిందా? చంద్రుడికి మాత్రం తార తనను ప్రేమిస్తున్నాదని తెలుసా. శాంత మాత్రం సంగతి గ్రహించింది. అవి శాంతి చల్లిన ప్రేమ బీజాలే! ఫలించాయని శాంతకు చాలా సంతోషంగా ఉండేది.

బాగానే ఉందనుకుంది శాంత. "అయితే తారకు ప్రేమ సంగతి ఏమీ ఎలా తెలిదో, చంద్రుడి కంతకన్నా తెలీదు. పైగా 'గురువుగారి



భార్య, తల్లి'; చంద్రుడు చస్తే ఒప్పుకుంటాడా! ఎలా దీనికి మార్గం" అని శాంత అనుకుంటున్నాది.

ఇంద్రుడు దగ్గరనుంచి బృహస్పతిని రమ్మంటూ కబురు వచ్చింది.

తారకు భర్తతోపాటు దేవలోకానికి వెళ్లాలని ఉంది; చంద్రుడ్ని విడిచిపెట్టి ఎలా వెళ్లనా అని ఉంది. 'మూటా ముల్లెకట్టి నడువుమంటున్నాది' పతి భక్తి. 'ఎలా కదుల్తావు నీ బహిః ప్రాణాన్ని విడిచిపెట్టి' అంటున్నాది చంద్రుడిమీద ప్రేమ. చివరకు తెగించి ఏదో దూరాభారాం నేనుకూడా ఎందుకు లెండి అని తేల్చివేసింది. బృహస్పతి కూడా ఎందుకులే! అని తన దారిని యింద్రుడి దగ్గరకు పొయ్యాడు.

'ఎన్నాళ్లకు! ఎన్నాళ్లకు! తనూ, చంద్రుడూ ఒంటరిగా ఉండడము వీలయింది' అనుకుంది తార. ఎలా అయితే రానని నిష్కర్షగా పెనిమిటితో చెప్పేసిందో, అంత తెగువతో చంద్రుడికికూడా తన ప్రేమ వెల్లడి చేయాలని సంకల్పించుకుంది. 'పతి భక్తి' మళ్ళీ కంఠానికి ఉరి అయింది. తన శీలాన్ని రక్షించుకోవాలని తహ తహ ఎక్కువయింది. పూజా గృహములోకి పరుగెత్తింది. భర్త పాంకోళ్లు పుచ్చుకొని తన శీలాన్ని, గౌరవాన్ని కాపాడమని వేడుకుంది. చంద్రుడిమీద ప్రేమకు, తనకూ ఋణానుబంధము తీరిందనుకుంది. చంద్రుడ్ని తల్లిలాగ ప్రేమిస్తానని, మరొక దృష్టి పెట్టుకోనని తార నిశ్చయానికి వచ్చింది.

స్త్రీ దేనినైనా సహిస్తుంది, ఓర్చుకుంటుంది గాని, తాను అనుభవించదలచుకున్న వస్తువు యితరులకు దక్కిపోతున్నాది అని విందా ఓర్చలేదు. తనచెలికత్తె శాంత చంద్రుడిమీద కన్ను వేస్తుందా! పైగా అమాయికుడైన చంద్రుడ్ని వలలో వేసుకుంటుందా! చంద్రుడు తనకు దక్కకుండా,

తాశోక చిలుకలాంటి శాంత వశము కానా! తార భరించలేక పోయింది. చంద్రుడు, శాంత ఏ పొదరింట్లో సరసముగా కాలము గడుపుతున్నారో, అక్కడికే రయ్యిమంటూ పరుగెత్తింది.

శాంతని అనాలిసిన నాలుగూ అంది. చంద్రుడ్ని చెవి పుచ్చుకొని 'బుద్ధిగానిపోయిందా' అని యీడ్చుకువచ్చింది. శాంత తనకోసమే యీనాటక మాడిందని తారకేం తెలుసు!

చంద్రుడికి ఏమీ తెలియడంలేదు. తార చచ్చేటట్టు చీవాట్లు పెడ్తుందనుకున్నాడు. భయం, భయంగానే యింటికివచ్చాడు. తంతే దూది పరుపుమీద పడినట్టు, శాంత కౌగిలిలోనుంచి తార జీవితంలోకి !— బృహస్పతికి లేని స్థానం, తనకు ఉన్నాదని చంద్రుడికి మాత్రం ఏం తెలుసు?

తారా చంద్రుల ప్రేమ ఎలాపరిణమించిందో, బృహస్పతిని పురస్కరించుకొని యింద్రుడు ఏమయ్యాడో, బృహస్పతి హృదయంలో ఎలాంటి పరివర్తనము వచ్చిందో, తెరమీద చూచి ఆనందించగలరు. తారను అభినందించగలరు. చంద్రుడి యెడలకూడా సానుభూతి చూపగలరు. తార యవ్వన లోపమా, బృహస్పతి బుద్ధిలోపమా అని మీలో మీరే తర్కించుకుంటారేమో!

!! శుభం !!

ఈ పాటలు
"హెచ్చెమ్వి" &
"నట్ రికార్డు" లలో వినుడు



# పాటలు - పద్యాలు

## 1. శాంత — పడవపాట

లల్లలా లాలా లల్లలలా !
లాలల్లలా లాలల్లా !—
లాగరా సఖుడా నా పడవ !
లాగర నా పడవ !—
పూవులు తగిలి పులకలదేలి
నడువగలేక ఆగిపోయెరా !
లాగర నాపడవ !—
వినవేలా అందగాడా నా మొరల !
జాగేలా ప్రియసఖి నేగానా !
నీవురాకపోతే ఈపడవ
పోదుర నాప్రియుడా !
లల్లలా లాలా లల్లలలా !
లాలల్ల లాలా లల్లా !—

## 2. బృహస్పతి — ఆశ్రమవాసులు — కోరస్

తల్లివీవె తండ్రివీవె దైవమీవెగా !
దాతవీవె త్రాతవీవె ధాతవీవెగా !
జయజయ వరదా ! జయజయ సుఖదా !
జయజయ శ్రితమానవ జనకామితఫలదా !—

అంధకారమందు వెలుగు జ్యోతి నీవెగా !
ఆర్తజనుల దరికి జేర్చునావ నీవెగా !—
జయజయ వరదా !—

## 3. శాంత — బాలచంద్రుడు — డ్యూయట్

శాం :—ప్రేమతోడ నిను పెంచుకొనియె
మనసార మాతార ! రసాల !—

చం :—బాలికవై మరి ప్రౌఢవై
యేపున మీరగదే—

శాం :—చిగురుటాకుల చీరతో
సీమంతము గనవే !
చిన్నినా బాల ! రసాల !—
ప్రేమతోడ నిను పెంచుకొనియె
మనసార మాతార ! రసాల !—

## 4. బృహస్పతి — పద్యం

కం ॥ పదునెనిమిది విద్యలు నినుఁ
జదివించెద, వేయునేల జగములనెందున్
బదులితనికి లేదని పిం
చెద, నిను నాయంతవాని జేసెదఁజంద్రా !

## 5. చంద్ర — శాంత — డ్యూయట్

చంద్ర :—యౌవనమేహాయి ! జగతిలో
యౌవనమేహాయి !—



శాంత :—చీకటిమునిగి, శోకముచెలగి
చీకునమెలగే జీవ జగతిలో !—

చంద్ర :—యౌవనమేహాయి జగతిలో
యౌవనమేహాయి :—

శాంత :—భవజలధిపై అవలిదరికి
హాయిగాజేరే ఆనావ

చంద్ర :—యౌవనమేనావ ! జగతిలో
యౌవనమేనావ !—

## 6. లంబూ — జంబూ — శాంతా — హాస్యగీతం

లంబు - జంబు :—నీవూరు నీపేరు
తెలుపవటేబాలా ! ఈవేళ నీపై
మనసాయె నాకేలనో బాలా !—

శాంత :—మల్లెపువ్వుల ఘుమా ఘుమా
తుమ్మెదల ఝుమా ఝుమా
నిండివుండే తోటలన్నీ నెలవులునాకు!—

లంబు - జంబు :—నీదు పూలతోటలోన నిమ్మచెట్టు ఉన్నదట !
నిమ్మచెట్టు నీడకింద నీళ్లబావి ఉన్నదట !
బావిలోని నీరటా ! బలే బలే రుచి యటా !
దాహమాయెనే బాలా ! దాహమాయెనే !
దారిచూపవే బావికి, దారిచూపవే !—

## 7. తారా — చంద్ర — డ్యూయెట్

తారా :—ప్రియసఖా ! జగతియే ప్రేమ !
ప్రియసఖా ! జగతియే ప్రేమ !

చంద్ర :—ప్రియానురాగము భేదమైతే
కలదే జగతి ప్రేమ !
కలదే జగతి ప్రేమ !

తారా :—రమణితానై రమ్మనగా
రానివాఁడు నరుడే

చంద్ర :— రారమ్మనగా పోయినంతనె
రౌరవమేగతి !
రౌరవమేగతి !—

## 8. తార — పద్యం

ఉ॥ లోకములోనఁ గొందరబలుల్, సతులన్ దనియింపలేఁ, న
స్తోకమనీష, నన్యపురుషుల్ తమకాంతలనంటకుండఁ దా
టాఁకులలోన వ్రాసిరి పరాంగనఁ గూడినపాపమంచు, న
య్యాఁకులపాటు జూచియిపుడాకులపాలైనయంగ నేటికిఁ !—

## 9. చంద్రుడు — పద్యం

చ॥ వికల చరిత్రుఁడైన, ముదివెంగలియైనఁ, గురూపియైననున్
త్రికరణ శుద్ధిగామగఁడె దేవుడఁటంచని నిశ్చయించి, యొం
డొకఁ డెటువంటివాఁ డయిననొప్పదు కోరఁగసాధ్వి, కిట్లెరుం
గక మదిఁదప్పెనేని, నరకంబుధ్రువంబు. ధ్రువంబు మానినీ !—



## 10. శాంత — తార — డ్యూయెట్

శాం :—అందముగా అలంకరిస్తా
పోయిరావే ప్రియునికొరకై
పోయిరావే తారా !

తార:—ఈ నగలు ఈ సొగసు తగునటే సఖీమనకు !

శాం :—బంగారమునకు తావివలెనే, వెలయునీకీ సొగసు !

తార ; } అహాహాహోహోహోహాహో - లలలలాలల్లాలలా !
శాం ; } లలలాలలలలాలలా లల్లలలా !

శాం :—ఇదివేయుదునా ?

తార:—ఔసఖీ !

శాం ;—ఇది తీర్చుదునా ?

తార:—ఔ చెలీ !

శాం :—ఇది వ్రాయుదువా ?

తార:—ఔ సఖీ !

శాం :—నీ మోమునుజూచి మోహజలధిలో
మునుగనివాడెవడే సఖీ ! నీ
మనోరథం బీడేరు నిపుడే !
పోయిరావే తారా ! పోయిరావే తారా !—

11. బృహస్పతి – పద్యం

శా॥ ఔరా ! యెంతటి ద్రోహిబుద్ధివిర ! చంద్రా ! దుర్మతీ ! పాతకీ !
లేరేలోకమునందు యౌవనులు ! నీలీలన్ గురుద్రోహులై
దౌరాత్మ్యంబునఁ దల్లివంటి గురుకాంతన్ బొందినారే ! దురా
చారున్ నిన్నిదె బూదిసేతుఁజటులాస్మద్ఘోర శాపంబునన్ !

12. చంద్రుడు – వియోగగీతం

ధరణియంతా తారామయమై
కానుపించె నాకనులకు !—
చిమ్మచీకటి క్రమ్మిన మదికి !
వెలుగు నొసగెగా నెలతవలపు !—
మరచిపోవ నాతరమౌనా !
ప్రేమభార ప్రియసఖితారా !—
ఏయెడఁజూచిన నాయెడ తారా !
తారా ! తారా ! తారా !

13. బృహస్పతి – భీభత్సప్రదర్శన గీతం

ఎంత ఘోరపాతకమే నీ చరితము తారా !
నీ చరితము తారా !—
నవయౌవనంబు శాశ్వతమని
నమ్మినావె ? తారా !

1. ముప్పదేండ్ల వయసు నీకు !—ఇదిగో ! కనుమా ! తారా
మురిసి మురిసి పోయేవు ! ముందుగతిని చూడుమా !



9. నలుబదేండ్ల వయసు నీకు ! ఇదిగో !—కనుమా ! తారా !—
నవసిపోయె నీ దేహము, నవ్వుల పాలయ్యెనే !—

3. ఏబదేండ్ల వయసు నీకు ! ఇదిగో !—కనుమా తారా !
ఒడలెల్లా ముడుతలాయె ! ఒగులుచూడ, రోత ! రోత !

4. అరువదేండ్ల వయసు నీకు ! ఇదిగో !—కనుమా ! తారా !
నడుమువంగె ! ఒడలుక్రుంగె !—తీరిపోయె నీ ఆశ !

5. డెబ్బదేండ్ల వయసు నీకు ! అయ్యో !—కనుమా ! తారా !
అవయవములు సడలిపోయె ! అంత్యకాలమాయెనోరా !

14. బృహస్పతి — పద్యం

ఉ॥ అత్రిమునీంద్ర నందనుఁ డనంత మదాలసుఁడౌ కుముద్వతీ
మిత్రుఁడు, తండ్రిపంపునను మిక్కిలి భక్తిని మమ్ముఁజేరి, స
చ్ఛాత్రునియట్లు వేదములు శాస్త్రములన్నియు నేర్చి, ద్రోహియై
మాత్రధికన్ మదీయసతి మానముఁ దాహరియించె వింటివే !—

కం॥ ఎంతటి సాహసియో వాఁ
డెంతయు మదిభయమువీడి, యేమేమో మ
త్కాంతకు బోధించి, వెసన్
జెంతను నేలేనివేళ జేకొనిచనియెన్—

15. ఇంద్రుడు — పద్యం

మ॥ గురుపత్నీ గమనంబు సల్పిన మహా ఘోరంబు సైరించి, ము
ష్కర దుష్కర్మునిఁ గావఁబూనితివె భాషానాథ ! కానిమ్ము, దు
స్తరదుర్వార మహోగ్రవజ్రవిశిఖాజ్వాలన్ బ్రసారించి, యీ
దురితాత్మున్ జగదేకదుర్మదు, గురుద్రోహిన్, విదారించెదన్ !

## 16. చంద్ర — శాంత — డ్యూయెట్

చంద్ర :—విఫలమైపోయెగా
నా బ్రతుకే వృధా ! వృధా !
ప్రియానురాగము స్మరియించి నిలువజాలనిక !
వియోగ భరమున దపియించి నిలువజాలనిక !

శాంత :—వినుమిక హితుడా ! వెతదీర
నీ వెతదీర !

చంద్ర :—వినియెద చెపుమా వెతదీర !

శాంత :—ప్రియసఖి తార ప్రేమ విచార
పిలువగ బంపెను ప్రియమార
హోహో హోహో హాహాహో
నిన్ను వలచి, నిన్ను దలచి,
కనుల నీరిడురా ! కనుల నీరిడురా !
అబలతార, అమృతధార !

చంద్ర :— వెతలుదీర వీనులార
మరిమరిచెపుమా మనసార !

శాంత :—నిన్నుబాసి నిలువలేక,
ఏడ్చెతార ఏకధార !

చంద్ర :—కలతపోయే కాలమాయె !
మదికిచాలా మోదమాయె !

శాంత :—జాలమేలా ! వెడలిరారా !

చంద్ర :—నయనచకోరా ! నాదుతారా !

---

Printed at Rangam Bros., G. T., Madras.